క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఆచారి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని 15వ వార్డు పరిధిలో ఉదయనగర్, ప్రతిభానగర్, శివాలయ కాలనీలకు వెళ్లే రోడ్డులో రూ.60 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శుక్రవారం బీజేపీ సీనియర్ నేత ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు నర్సింహ, కృష్ణ, యాదయ్య, రమేశ్, యాదగిరి, రాజు, లక్ష్మణ్, రవి, శ్రీను, సాయి, వెంకటేశ్ పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న అనురాధ

ఆమనగల్లు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ అనురాధ తెలిపారు. ఆమనగల్లు మండలం కోనాపూర్‌లో జిల్లా, మండల పరిషత్ నిధుల నుంచి మంజూరైన రూ.4.10 లక్షలతో నిర్మించే మురుగుకాలువ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మల్లమ్మ, ఎంపీటీసీ సరిత, బీఆర్‌ఎస్ నాయకులు పత్యానాయక్, పంతునాయక్, యాదయ్య, స్థానిక నాయకులు రమేశ్, మహేందర్, శ్రీకాంత్, భారతమ్మ, వెంకటయ్య, కృష్ణయ్య, శివ, అంజయ్య, బాల్‌రెడ్డి, శివలీల, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత..


ఆమనగల్లుమండలం కోనాపూర్‌లో ప్రభుత్వం అందించిన క్రికెట్ కిట్‌ను స్థానిక యువకులకు జెడ్పీటీసీ అనురాధ అందజేశారు. సర్పంచ్ కడారి మల్లమ్మ, ఎంపీటీసీ సరిత, స్థానిక నాయకులు.. పత్యానాయక్, పంతునాయక్, యాదయ్య, రాజు, సంజీవ, రవి పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల కాల్చివేత


చీరలను కాల్చేస్తున్న కాంగ్రెస్ మహిళా నేతలు

యాచారం: మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో బతుకమ్మ చీరలు నాణ్యతగా లేవని కాంగ్రెస్ మహిళా శ్రేణులు కాల్చేశారు. గ్రామంలోని చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ మహిళా శ్రేణులు నందిని, నిర్మల, జంగమ్మ, యాదమ్మ తదితరులు బతుకమ్మ చీరలను కాల్చేశారు. ప్రభుత్వం నాణ్యత లేని చీరలను పంపిణీ చేసి గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు. ఈ చీరలు మాకొద్దంటూ నినదించారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వండి


మంచిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న మహిళలు

అబ్దుల్లాపూర్‌మెట్: నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామస్తులు శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సొంత ఇళ్లు లేకపోవడంతో అద్దె ఇళ్లలోనే ఉంటూ జీవనం సాగిస్తున్నామని.. ప్రతీ నెలా అద్దె చెల్లించేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి.. కలెక్టర్‌తో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీపీఎం నాయకులు నర్సింహ, శివ, ప్రభాకర్, జాను, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన


ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు


కడ్తాల్: మండల పరిధిలోని కానుగుబావితండాలో శుక్రవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఆంజనేయ చార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్, బీక్యానాయక్, బీచ్యానాయక్, జాన్యా, శంకర్, నాగార్జున, శ్రీను, కిషన్, రాజు,సేవ్యా, హర్యా, లక్ష్మన్, రతన్, మహేశ్, రాజు, జగన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

అభయ‘హస్తం’ ఎవరికో?


మల్‌రెడ్డి రంగారెడ్డి


దండెం రాంరెడ్డి


మర్రి నిరంజన్‌రెడ్డి


ఈసీ శేఖర్‌గౌడ్

- కాంగ్రెస్‌లో హీటెక్కిస్తున్న అసెంబ్లీ టికెట్ల కేటాయింపు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్రపోటీ
- తమకే వస్తుందంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న నేతలు
- అధిష్టానం పెద్దల చుట్టూ ప్రదక్షిణలు

ఇబ్రహీంపట్నం: మరో వారం రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ టికెట్‌కై ఆ పార్టీ నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. తమకే టికెట్ వస్తుందని ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఆశావహులు రాష్ట్ర, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల చుట్టూ తమకే టికెట్ కేటాయించాలని ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫైనల్‌గా టికెట్ ఎవరికి దక్కుతుందో తెలియక కార్యకర్తల్లో ఆయోమయ పరిస్థితి నెలకొంది. మిగితా నియోజకవర్గాలతో పోలిస్తే ఇక్కడ భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. నేతల మధ్య గ్రూప్ రాజకీయాలు ఉండటంతో సఖ్యత కరువైంది. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే గత ఎన్నికల ఫలితాలే పునరావృతం అవుతాయంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

టికెట్ ఆశిస్తున్న నేతలు..

ఇబ్రహీంపట్నం టికెట్ కోసం జనరల్ కేటగిరిలో.. మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దండెం రాంరెడ్డి, టీపీసీసీ సభ్యుడు, మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, బీసీ కేటగిరిలో.. ఈసీ శేఖర్‌గౌడ్, కొత్తకుర్మ మంగశివకుమార్ దంపతులు దరఖాస్తు చేసుకున్నారు. ఆ పార్టీ స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి రంగారెడ్డి, రాంరెడ్డి, మర్రి నిరంజన్‌రెడ్డి పేర్లను అధిష్టానానికి పంపినట్లు సమాచారం.


మంగశివకుమార్ దంపతులు

మల్‌రెడ్డికి రేవంత్ మద్దతు!

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోయినప్పటికీ బీఎస్పీ (ఏనుగు గుర్తు) నుంచి పోటీచేసి కేవలం 350 స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు.ఈసారి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ కేటాయిస్తే తప్పక గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మద్దతు మల్‌రెడ్డికే ఉన్నట్లు నియోజకవర్గంలో ప్రచారం జోరుగా సాగుతోంది.

కాంగ్రెస్‌నే నమ్ముకున్నా..

దాదాపు పదేళ్లపాటు అధికారంలో లేకపోయినా కష్టకాలంలోనూ కాంగ్రెస్‌తోనే పనిచేస్తున్నాను. ఈసారి టికెట్ ఇస్తే సత్తాఎంటో చూపిస్తానంటూ టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి అధిష్టానం వద్ద తన వాణి వినిపిస్తున్నారు. పార్టీకి ఏనాడూ ద్రోహం చేయలేదని.. పార్టీ నిర్ణయాన్ని ఏనాడు ధిక్కరించలేదని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నానన్నారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మద్దతు రాంరెడ్డికి ఉన్నట్లు సమాచారం.

ఓటమెరుగని నేతగా..

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌కు ప్రతికూల పరిస్థితులు ఉన్న సమయంలోనూ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతం కోసం పనిచేశానని మాజీ ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆయా స్థానాలకు పోటీచేసిన ప్రతి ఎన్నికలో విజేతగా నిలిచాను. ఆదిబట్ల సర్పంచ్‌గా, ఇబ్రహీంపట్నం ఎంపీపీగా పనిచేశానని తెలిపారు. తాజాగా తాను ఆదిబట్ల కౌన్సిలర్‌గా, తన సతీమణి నిత్యారెడ్డి మంచాల జెడ్పీటీసీగా కొనసాగుతున్నామ తెలిపారు. ఈ నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ పరిధిలోకి వస్తుండటం, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా మర్రి నిరంజన్‌రెడ్డికి ఉండటంతో తప్పక ఈసారి సీటు తనకే దక్కుతుందనే ఆశతో ఉన్నారు.

బీసీ వాదంపై ఆధారం...

ఆ పార్టీ నేతలు ఈసీ శేఖర్‌గౌడ్, కొత్తకుర్మ మంగశివకుమార్ దంపతులు బీసీ వాదంతో టికెట్ ఆశిస్తున్నారు. అధిష్టాన పెద్దలతో వీరు టచ్‌లో ఉన్నప్పటికీ.. హైకమాండ్ తీసుకునే బీసీ డిక్లరేషన్‌పైన వీరి భవిష్యత్ ఆధారపడి ఉందని టాక్. ప్రతీ పార్లమెంట్ పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కేటాయించాలని అధిష్టానం నిర్ణయిస్తే.. వీరి టికెట్ అంశం తెరపైకి వచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీసీలకు టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసేవరకు ఈ ఉత్కంఠ ఇలాగే కొనసాగనుంది.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం


కడ్తాల్: బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- కొనసాగుతున్న బతుకమ్మ చీరల పంపిణీ

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండిలో సర్పంచ్ తులసీరాంనాయక్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కులమతాలకు అతీతంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ సత్యం, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, నాయకులు హర్యానాయక్, తులసీరాం, పత్యానాయక్, రాజేశ్‌గౌడ్, జవహర్‌లాల్, సక్రి తదితరులు ఉన్నారు.

చిత్తాపూర్‌లో..

మంచాల: మండల పరిధిలోని చిత్తాపూర్‌లో సర్పంచ్ నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి మహిళ చీరలు తీసుకోవాలన్నారు. మండల మహిళా సమాఖ్య కోఆర్డినేటర్ సంతోష, వీఓఏలు స్వప్న, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

నాగన్‌పల్లిలో..

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెబుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని నాగన్‌పల్లి సర్పంచ్ జగన్, ఎంపీటీసీ మంగ కోరారు. మండలం పరిధిలోని నాగన్‌పల్లిలో వారు శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ బీరప్ప, వార్డుసభ్యులు సునీత, బీఆర్‌ఎస్ నాయకులు అంజయ్య, శరత్‌రాయుడు, సత్తయ్య పాల్గొన్నారు.

ఉప్పల వెంకటేశ్‌కు శుభాకాంక్షల వెల్లువ


ఆమనగల్లు: వెంకటేశ్‌ను సన్మానించిన నేతలు

ఆమనగల్లు: రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త ఘనంగా సత్కరించారు. ఉప్పల వెంకటేశ్‌ను హైదరాబాద్‌లో శుక్రవారం వెంకటేశ్‌గుప్త, గంప శ్రీను తదితరులు కలిసి సత్కరించారు. ఎంపీపీ నిర్మల, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పద్మనారాయణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

కడ్తాల్: తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు గంప శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మిషన్ భగీరథకి.. వైస్ చైర్మన్‌గా ఉప్పల వెంకటేశ్‌కి స్థానం కల్పించడం హర్షణీయమన్నారు. ఎంపీపీ నిర్మల, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పద్మనారయణ ఉన్నారు.

సన్మానించిన శ్రీనివాస్‌రెడ్డి..

తలకొండపల్లి: మిషన్ భగీరథ కార్పొరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, విజేందర్‌రెడ్డి, చిత్తరంజన్‌దాస్, నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్

ఆమనగల్లు: విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమనగల్లు మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌సింగ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆమనగల్లు ఆర్టీసీ బస్టాండ్ వద్ద శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్ష చేపట్టారు. శ్రీకాంత్‌సింగ్ మాట్లాడుతూ.. ఆమనగల్లు నుంచి తరలించిన బీసీ హాస్టల్‌ను వెంటనే పునరుద్ధరించాలని, షాబాద్‌లో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలను ఆమనగల్లులో ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ నాయకులు శ్రీను, శ్రీశైలం, ఏబీవీపీ నాయకులు శ్రీరామ్, భరత్, సురేశ్, సాయి, తరున్‌నాయక్, శివ, మల్లేశ్, సుమన్, బద్రి, శంకర్, సాయి, సునీల్, శివ, సిద్ధు, నందు తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్షలో ఏబీవీపీ నాయకులు

ఖోఖోలో సత్తాచాటిన రావిచేడ్ విద్యార్థి

కడ్తాల్: షహీద్ భగత్‌సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో తెలంగాణకు చెందిన క్రీడాకారులు శివకుమార్, రోహిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర జట్టు 2వ స్థానంలో నిలిచినట్లు తెలంగాణ ఖోఖో టీమ్ కోచ్ శివ తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్‌ను అతడి స్వగ్రామం రావిచేడ్‌లో శుక్రవారం సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ గోపాల్, నాయకులు వితలయ్యగౌడ్ ఘనంగా సన్మానించారు.

అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారు

పోలీసుల తీరుపై మల్‌రెడ్డి ఆగ్రహం

ఇబ్రహీంపట్నం రూరల్: పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లా పనిచేస్తున్నారని.. తీరు మారకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు కొత్తకుర్మ శివకుమార్, కౌశిక అయిలయ్య, కుంట గోపాల్‌రెడ్డి, నక్క శివగౌడ్, చెక్క కిషన్, ఎరుకలి రవిని అరెస్టు చేసి ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో పెట్టారు. విషయం తెలుసుకున్న మల్‌రెడ్డి రంగారెడ్డి.. ఆదిబట్ల పీఎస్‌కు వెళ్లి కౌన్సిలర్లను పరామర్శించారు. సీఐ రఘువీర్‌గౌడ్‌పై మండిపడ్డాడు. కౌన్సిలర్లను ఎందుకు అరెస్టు చేశారు. ఏ కారణంతో పోలీస్ స్టేషన్‌లో పెట్టారని నిలదీశారు. తీరు మార్చుకోకుంటే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. తాము అధికారంలో వచ్చిన వెంటనే అక్రమ అరెస్టులకు పాల్పడినవారిపై చర్యలు తప్పవన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

20లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం

సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. అందులో భాగంగానే ప్రభుత్వం ‘సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం’ (బడి పిల్లలకు ఉదయం ఉపాహారం)కు శ్రీకారం చుట్టిందని అన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలోనే మొదటగా మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాహారం తీసుకున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 20లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.


విద్యార్థులతో కలిసి ఉపాహారం తింటున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ సత్యం, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంఈఓ సర్దార్‌సింగ్, ఎంఎన్ఓ జంగయ్య, ఎస్ఓ అనిత, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు భిక్షపతి, లక్పతి నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆశ కార్యకర్తలు

ఆమనగల్లు: చలో కలెక్టరేట్‌కు తరలివెళ్తున్న ఆశ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం ఆ సంఘం నాయకులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి.. సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కురుమయ్య, ఆశ కార్యకర్తలు సల్మా బీబీ, నిర్మల, వసంత, ఈశ్వరమ్మ, లక్ష్మమ్మ, అనిత, మంజుల, చంద్రకళ, వరమ్మ, శమంత, సంతోష, చిట్టి తదిరతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



ఆమనగల్లు: నిరసన తెలుపుతున్న కార్మికులు

9వ రోజుకు చేరుకున్న మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

ఆమనగల్లు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం కార్మికుల నిరసన తెలిపారు. సమ్మెలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కురుమయ్య, కార్మికులు పద్మ, సత్యమ్మ, శంకరమ్మ, ఈశ్వరమ్మ, సుగుణమ్మ, ఆశమ్మ, రాములమ్మ, అలివేలు, గిరిజ, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి..

తలకొండపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి భగవంత్‌రాజ్ డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకుడు కురుమయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 9వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని సందర్శించిన భగవంతురాజ్ మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. కార్మికులు.. రమాదేవి, నాగమణి, శ్యామ్, ప్రేమలత, రాములమ్మ, మన్నెమ్మ, అరుణ, పద్మ, దేవకమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- తుర్కయంజాల్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

తుర్కయంజాల్: బీఆర్‌ఎస్‌తోనే అన్నిప్రాంతాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.3.25 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే మున్సిపాలిటీకి పెద్దఎత్తున నిధులను కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.15 కోట్ల నిధులను కూడా మంజూరు చేయించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ సత్తయ్య, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కనీస సమాచారం ఇవ్వరా..

అయితే యంజాల్‌లోని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ మధ్య విభేదాలకు దారితీసింది. ప్రారంభోత్సవాల గురించి తమకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితతో పాటు పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యే రాకముందే చైర్‌పర్సన్, కౌన్సిలర్లు కొబ్బరికాయలను కొట్టి పనులను ప్రారంభించారు. 23వ వార్డులో రోడ్డు పనులను ప్రారంభించడానికి వెళ్లిన సమయంలో బీఆర్‌ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్ నాయక్‌కు.. చైర్‌పర్సన్, కౌన్సిలర్లతో వాగ్వాదం చోటు చేసుకుంది. ఒకరికి ఒకరు తోసుకోవడంతో 20వ వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీకి స్వల్ప గాయాలయ్యాయి. ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకోవడానికి యత్నించిన పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి ఆదిబట్ల, వనస్థలిపురం పీఎస్‌లకు తరలించారు.


తుర్కయంజాల్: అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి, నాయకులు

బస్తీ దవాఖాన ప్రారంభం..

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో బస్తీ దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో బస్తీ దవాఖానాలు, గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడంతో ప్రజలకు స్థానికంగానే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇబ్రహీంపట్నంలో రూ.37 కోట్లతో త్వరలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కాబోతుందన్నారు. ఆదిబట్లలో మెడికల్ ఆఫీసర్ పోస్టు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్తిక కోరగా తక్షణమే నియమించాలని డీఎంహెచ్ఓను ఎమ్మెల్యే ఆదేశించారు. నిరుపేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్తికగౌడ్, వైస్ చైర్‌పర్సన్ కళమ్మ, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు హరిదాసుగౌడ్, మహేందర్, శ్రీనివాస్, నాగేష్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఏఈ వీరాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

యశోదమ్మకు నివాళి..

ఇబ్రహీంపట్నం: మాజీ పట్వారి జైన్ శ్రీరామ్‌రెడ్డి సతీమణి యశోదమ్మ దశదిన కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, కేవీ రమేష్‌రాజు, సుల్తాన్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

నిరుద్యోగులకు అండగా బీఎన్‌ఆర్ ట్రస్టు

ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి

యాచారం: నందివనపర్తి గ్రామం నుంచి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 11 మంది యువతీయువకులను శుక్రవారం బీఎన్‌ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగుకలు బీఎన్‌ఆర్ ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ ఉన్నారు.

చౌదర్‌పల్లిలో ..

మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 10 మంది యువతీయువకులను శుక్రవారం కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, పాశ్చ భాషా, ఎస్ఐ అమీర్‌పేట శ్రీశైలం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

తలకొండపల్లి: మండల పరిధిలోని బోడియా తండాకు చెందిన నలుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం తండాకు వెళ్లి యువకులను సత్కరించారు. అనంతరం చెన్నారంలో ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచ్ స్వప్న, భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వరలక్ష్మీ, ఆంజనేయులు, మల్యానాయక్, రమేష్, జగన్‌రెడ్డి, కృష్టారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.


యాచారం: పీసీ ఉద్యోగాలు సాధించిన యువతీయువకులను సన్మానిస్తున్న శేఖర్‌రెడ్డి

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి చెందిన శంకర్‌జీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం స్థానిక నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, గౌడసంఘం అధ్యక్షుడు నర్సింహగౌడ్, నాయకులు వెంకటయ్యగౌడ్, మల్లేశ్, రాములు, శ్రీను పాల్గొన్నారు.